# తొలి అక్షరం

Tholi Aksharam.com

మా అక్షరమే మీ ఆయుధం

## తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 01 సంచిక : 179 శుక్రవారం 17-05-2024 పేజీలు : 5



## విలేకరులు కావలెను

### తొలి అక్షరం తెలుగు దినపత్రిక


వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాదరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్ధులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు.

సీనియర్లు కు ప్రాధాన్యం- కొత్తవారికి కూడా అవకాశం.

నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


హైదరాబాద్ : ఈ నియోజకవర్గ త్రిముఖ పోరులో గెలుపు ఎవరిది..! పెరిగిన పోలింగ్ శాతం ఎవరికి లాభం..పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నాటి నుంచి అందరి దృష్టి ఆ నియోజకవర్గంపైనే ఉంది. అక్కడ టికెట్ ఎవరికి ఇస్తారు.. బరిలో ఎవరు నిలుస్తారు.. ఇలా చాలా చర్చ జరిగింది. పోలింగ్ ముగిసింది.. ఇక ఇప్పుడు ఆ పార్లమెంట్ స్థానంలో ఏపార్టీ జెండా ఎగరేస్తుంది? ఏ అభ్యర్థి గెలిచే అవకాశం ఉంది? ఇలా కొత్త చర్చ జరుగుతోంది. ఎంపీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుండి ఎంతోమందిని ఆకర్షించిన మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో తాజాగా ఇప్పుడు గెలిచేది ఎవరు అనే దానిపై జోరుగా చర్చ సాగుతోంది. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నాటి నుంచి అందరి దృష్టి ఆ నియోజకవర్గంపైనే ఉంది. అక్కడ టికెట్ ఎవరికి ఇస్తారు.. బరిలో ఎవరు నిలుస్తారు.. ఇలా చాలా చర్చ జరిగింది. పోలింగ్ ముగిసింది.. ఇక ఇప్పుడు ఆ పార్లమెంట్ స్థానంలో ఏపార్టీ జెండా ఎగరేస్తుంది? ఏ అభ్యర్థి గెలిచే అవకాశం ఉంది? ఇలా కొత్త చర్చ జరుగుతోంది.

# ఈ నియోజకవర్గ త్రిముఖ పోరులో గెలుపు ఎవరిది..!



ఎంపీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుండి ఎంతోమందిని ఆకర్షించిన మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో తాజాగా ఇప్పుడు గెలిచేది ఎవరు అనే దానిపై జోరుగా చర్చ సాగుతోంది. మెదక్ పార్లమెంటుపై ఇంత చర్చ జరగడానికి కారణం గతంలో ఇక్కడ రాజకీయ ఉద్దండులు ఎంపీ బరిలో నిలిచి దేశ రాజకీయాలను మర్చారు. మెదక్ పార్లమెంట్ అంటేనే ఒక మినీ ఇండియా. వివిధ రాష్ట్రాల ప్రజలు ఇక్కడ నివసిస్తూ ఉంటారు. ఇక్కడి నుండి ఇందిరా గాంధీ ఎంపీగా పోటీ చేసి దేశ ప్రధాని కూడా అయ్యారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఇక్కడి నుండి ఎంపీగా పోటీ చేసి గెలిచారు. అందుకే ఈ స్థానానికి అంతటి క్రేజ్. మొన్న జరిగిన ఎంపీ ఎన్నికల్లో ఈ మెదక్ పార్లమెంట్ నుండి బీఆర్ఎస్ నుండి వెంకట్ రాం రెడ్డి.. కాంగ్రెస్ నుండి నీలం మధు.. బీజేపీ నుండి రఘునందన్ బరిలో నిలిచారు. ఈ ముగ్గురు కూడా ఎన్నికల్లో గెలవడానికి తీవ్రంగా కృషి చేసారు. ఆయా పార్టీల జాతీయ, రాష్ట్ర స్థాయి నేతలు కూడా వారి అభ్యర్థుల గెలుపుకోసం జోరుగా ప్రచారం నిర్వహించారు. ఎలాగైనా సరే మెదక్ పార్లమెంట్‌పై జెండా పాతలని కసితో పనిచేశాయి మూడు ప్రధాన పార్టీలు. అందుకే చివరికి వరకు ఇక్కడ త్రిముఖ పోరే కొనసాగింది.దీనికి తోడు ఈసారి పోలింగ్ పర్సంటేజ్ కూడా బాగా పెరిగి.. 75.90 పోలింగ్ నమోదు అయ్యింది. గత ఎన్నికల్లో జరిగిన పోలింగ్ పర్సంటేజ్‌తో చుస్తే ఈసారి 3.38 శాతం పెరిగింది. పెరిగిన పోలింగ్ ఎవరికి ప్లస్ అవుతుంది. ఈ త్రిముఖ పోరులో ఎవరు గెలుస్తారు అనే దాని పై బెట్టింగ్‌లు కూడా జోరుగా నడుస్తున్నాయి.

మెదక్ పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉండగా అందులో ఆరు స్థానాలను బీఆర్ఎస్ పార్టీ గెలిచింది. ఒక మెదక్ అసెంబ్లీ మాత్రం కాంగ్రెస్ దక్కించుకుంది. మొదటి నుండి కూడా బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఇక్కడ నల్లేరు మీద నడకే అనే ప్రచారం జరిగింది. కానీ కాంగ్రెస్, బీజేపీ కూడా ఈ సీట్‌ను చాలా సీరియస్ గానే తీసుకున్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ మెదక్ సీట్ దక్కించుకోవాలని కసిగా పనిచేసింది. దుబ్బాక అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన రఘునందన్ మెదక్ ఎంపీగా గెలవాలని గట్టిగా పనిచేశారు. బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటగా ఉన్న మెదక్ పార్లమెంట్ స్థానంను దక్కించుకివడానికి కాంగ్రెస్, బీజేపి పార్టీలు బాగానే కృషి చేసాయి. అంతే స్థాయిలో బీఆర్ఎస్ పార్టీ కూడా వ్యూహాలు చేస్తూ ముందుకు సాగింది.

బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం మాజీ మంత్రి హరీష్ రావు అన్ని తానై ప్రచారం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఈ పార్లమెంటు పరిధిలో తన బస్సు యాత్రను నాలుగు నియోజకవర్గాల్ల కవర్ అయ్యేలా ప్లాన్ చేసి, ప్రచారం నిర్వహించారు. ఇక మెదక్ పార్లమెంట్ పరిధిలో కీలకమైన నియోజకవర్గం సిద్దిపేట నియోజకవర్గం. ఇక్కడి ప్రజలు ఏ పార్టీ వైపు నిలిచారు.? అనే చర్చ జోరుగా సాగుతోంది. తెలంగాణ ఉద్యమం పురుడు పోసుకున్న నాటి నుంచి మెదక్ పార్లమెంట్‌కు జరిగిన ఎన్నికల ఫలితాలను గమనిస్తే సిద్దిపేట నియోజకవర్గ ప్రజలు తీర్పే కీలకంగా ఉంటుంది. సిద్దిపేట ప్రజలు ఏ పార్టీ వైపు నిలిస్తే ఆ పార్టీ గెలుపొందడం విశేషం. ఆ సెంటిమెంట్ దృష్ట్యా తాజాగా జరిగిన పార్లమెంట్ ఎన్నికల ప్రచారం కేసీఆర్ చివరి సభను ఇక్కడే ఏర్పాటు చేశారు. సిద్దిపేట నియోజకవర్గ ప్రజలు ఏ పార్టీ వైపు నిలిచారన్న అంశంపై జోరుగా బెట్టింగ్‌లు సాగుతున్నాయి. మెదక్ పార్లమెంట్ పరిధిలోని సిద్దిపేట నియోజక వర్గంలో 2,37,591 మంది ఓటర్లకు గాను 1,74,969 (73.64శాతం) మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. దుబ్బాక నియోజకవర్గంలో 2,00,125 మంది ఓటర్లకు గాను 1,64,952(82.42 శాతం) మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.

గజ్వేల్ నియోజక వర్గంలో 2,80,193 మంది ఓటర్లు కు గాను 2,25,607 (80.31 శాతం) మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తంగా సిద్దిపేట జిల్లా మెదక్ పార్లమెంట్ పరిధిలోని 7,18,629 ఓటర్లుకు గాను 5,65, 528 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇక గతంలో జరిగిన 2019 లోక్ సభ ఎన్నికల్లో జిల్లాలోని మూడు నియోజకవర్గాలు 1,83, 772 ఓట్ల మెజార్టీని అందించాయి. గజ్వేల్ నియోజకవర్గంలో 84,187 ఓట్ల మెజార్టీ, దుబ్బాక నియోజకవర్గంలో 52,478 ఓట్ల మెజార్టీ, సిద్దిపేట నియోజకవర్గంలో 47,107 మెజార్టీ అందించడంతో కారు పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందారు. ఇలా మెదక్ పార్లమెంట్ ఏర్పాటైన నాటి నుంచి సిద్దిపేట నియోజకవర్గ ప్రజలు గులాబీ పార్టీకి పట్టం కడుతు వస్తున్నారు. పార్లమెంట్ పరిధిలో మిగిలిన నియోజకవర్గాల్లో అభ్యర్థుల మెజార్టీ సాధించినప్పటికి.. సిద్దిపేట నియోజకవర్గంలో వచ్చే మెజార్టీతో కారు పార్టీ అభ్యర్థులు జయకేతనం ఎగరేసిన సందర్భాలు ఉన్నాయి. గత రెండున్నర దశాబ్దాల కాలంగా మెదక్ పార్లమెంటు స్థానంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పట్టు బిగించి వరుస విజయాలతో మెదక్ లోక్‌సభ స్థానంలో పాగా వేసాయి.1998లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో దివంగత కాంగ్రెస్ సీనియర్ నేత బాగారెడ్డి ఎంపీగా గెలుపొందగా, ఆ తర్వాత మళ్లీ ఇప్పటి వరకు కాంగ్రెస్‌ఈ స్థానంలో గెలవలేదు.

2009 ఎన్నికల్లో అప్పటి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసిన విజయశాంతి ఎంపీగా గెలుపొందాగా, 2014 ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, 2019లో అదే పార్టీకి చెందిన కొత్త ప్రభాకర్ రెడ్డి ఎంపీగా గెలుపొందారు. ఇలా మెదక్ స్థానాన్ని బీఆర్ఎస్ పార్టీ కంచుకోటగా మార్చుకుంది. గత సెంటిమెంట్ పునరావృతం అవుతుందని బీఆర్ఎస్ ధీమాతో ఉన్నారు. తాజాగా దేశంలో, రాష్ట్రంలో చోటు చేసుకున్న పరిణామాలతో ఆ పార్టీ ఓటు బ్యాంక్ తమవైపే మళ్లిందని కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు లెక్కలేసుకుంటున్నారు. బీజేపీ పార్టీ నుండి ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు, రాష్ట్ర సీనియర్లు రఘునందన్ తరపున ప్రచారం చేయగా.. కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు పక్షాన ఆ పార్టీ నుండి ఏఐసీసీ కీలక నేత రాహుల్ గాంధీ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఇతర మంత్రులు ప్రచారం నిర్వహించారు. ఇలా గెలుపుపై ప్రధాన పార్టీ అభ్యర్థులు ధీమా వ్యక్తం చేస్తుండగా.. మెదక్ పార్లమెంట్ జెండా ఎగరేసేదీ ఎవరో.. సిద్దిపేట నియోజకవర్గ ప్రజలు ఏ పార్టీ వైపు నిలిచారో అనే ఉత్కంఠ మాత్రం రాష్ట్ర వ్యాప్తంగా నెలకొంది.

- ◆ ప్రభుత్వ ఆదాయ పెంపు మార్గాలపై రేవంత్ రెడ్డి కీలక సూచనలు
- ◆ పన్ను ఎగవేత పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచన
- ◆ నెలవారీ లక్ష్యాలు పెట్టుకొని రాబడులు సాధించాలన్న సీఎం
- ◆ మద్యం అమ్మకాలు పెరిగినప్పటికీ లక్ష్యానికి అనుగుణంగా ఆదాయం పెరగడం లేదని వ్యాఖ్య

# పన్నుల ఎగవేత పట్ల కఠినంగా వ్యవహరించాలి



పన్నుల ఎగవేత పట్ల కఠినంగా వ్యవహరించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఆదాయ పెంపు మార్గాలపై ఆయన గురువారం సమీక్ష నిర్వహించారు. గత ఏడాది ఆదాయంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆదాయం పెరిగేలా సంస్కరణలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ఆదాయం పెరిగేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. నెలవారీ లక్ష్యాలు పెట్టుకొని రాబడులు సాధించాలన్నారు. పన్నుల ఎగవేత పట్ల అధికారులకు సూచనలు జారీ చేశారు. జీఎస్టీ ఎగవేస్తే ఎవరినైనా ఉపేక్షించవద్దన్నారు. జీఎస్టీ రిటర్న్‌లో అక్రమాలు జరగడానికి వీల్లేదన్నారు. మద్యం అమ్మకాలు పెరిగినప్పటికీ లక్ష్యానికి అనుగుణంగా ఆదాయం పెరగడం లేదన్నారు. అక్రమ మద్యం, పన్ను ఎగవేతలు లేకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.ఆదాయం ఉత్పత్తిపై పక్కా ప్రణాళికలు.. అధికారులతో సీఎం వేంత్ భేటీరాష్ట్ర ఆదాయం పెంచేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని, పన్నుల ఎగవేత లేకుండా కఠిన చర్యలు చేపట్టాలని హెచ్చరించారు. వార్షిక లక్ష్యానికి అనుగుణంగా

మిగతా 2లో

# సీఏఏను ఎవరూ ఆపలేరు : మోడీ



ఢిల్లీ: మోడీ వెళ్తే సీఏఏ కూడా వెళ్తుందని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని.. సీఏఏను ఎవరూ ఆపలేరని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉత్తర ప్రదేశ్ లో ప్రధాని మోడీ పర్యటిస్తున్నారు. అజాంఘర్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ.. 'ఎక్కడికెళ్లినా ఒకటే మాట వినిపిస్తోంది.. అదే ఫిర్ ఏక్ బార్.. 400 పార్' అని చెప్పారు. దేశ ప్రజలంతా మోడీనే మళ్లీ ప్రధాని అంటున్నారని ఆయన చెప్పారు.పేదల అభివృద్ధి కోసం రాత్రి పగలు కష్టపడుతున్నానని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. మీ బాధలను ఒక్కొకటిగా తొలగిస్తున్నామని చెప్పారు. మోడీ గ్యారెంటీపై ప్రజలకు నమ్మకం ఉందని.. అందుకు, సీఏఏ చట్టమే ఉదాహరణ అని ప్రధాని చెప్పారు. సీఏఏ కింద భారత్ పౌరసత్వం ఇవ్వడం ప్రారంభమై ందన్నారు. దేశంలో వీరంతా చాలా ఏళ్లుగా శరణార్థులుగా ఉన్నారని చెప్పారు.విపక్ష కూటమి ఓటు బ్యాంక్ రాజకీయం చేస్తోందని మోడీ విమర్శించారు. ఇండియా కూటమి పేదల రిజర్వేషన్లను ముస్లింలకు కేటాయిస్తామంటున్నారని.. మైనార్టీలకు బడ్జెట్ లో 50శాతం ఖర్చు చేస్తామంటున్నారని మండిపడ్డారు. 70ఏళ్లుగా హిందువులు, ముస్లింలు అంటూ విభజించి రాజకీయం చేశారని విపక్షాలపై ఫైర్ అయ్యారు. దేశమంతా ఇప్పుడు ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవంపై కూడా ఇండియా కూటమి విమర్శలు చేసిందని

మిగతా 2లో

## ప్రత్యేక కోర్టు విచారణకు స్వీకరిస్తే.. ఈడీ అరెస్ట్ చేయొద్దు : సుప్రీం

## మూడు రోజులు హైదరాబాద్‌లో కాలుష్యం ఎందుకు తగ్గిందో తెలుసా?

# దండకారణ్యంలో మారణ కాండకు బాధ్యులు మీరే

- ◆ మావోయిస్ట్ అధికార ప్రతినిధి వికల్ప్
- ◆ ప్రధాని మోదీ, అమిత్ షాల ఆదేశాలతోనే ఎన్ కౌంటర్లు
- ◆ ఆపరేషన్ కగార్ లో ఇప్పటికే 107 మంది నక్సలైట్లు మృతి వారిలో 45 మంది సాధారణ పౌరులే
- ◆ ఎన్ కౌంటర్లు కావవి
- ◆ పభుత్వ హత్యలే
- ◆ అడువులలలో టాంకులు, డ్రోన్ లు, హెలికాప్టర్లు, జవాన్ల కదలికలు
- ◆ చర్చలకు సిద్ధమన్నా కేంద్రంలో చలనం లేదు



ఢిల్లీ: ఇటీవల దండకారణ్యంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య కాల్పులు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా మావోయిస్టులు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ అధికార ప్రతినిధి వికల్ప్ పేరిట సంచలన లేఖ విడుదల చేశారు. ఈ లేఖలో పలు కీలక విషయాలను ప్రస్తావించారు. ' ఆపరేషన్ కగార్ పేరిట దండకారణ్యంలో మరణ హెూమం జరిగింది. 5 నెలల్లో 27 ఎన్ కౌంటర్లు,18 ఫేక్ ఎన్ కౌంటర్లు జరిగాయి. 107 మంది మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో 45 మంది వరకు సాధారణ పౌరులే ఉన్నారు. చర్చలకు సిద్ధమని చెప్పినా ప్రభుత్వం నుంచి స్పందన రాలేదు.ప్రధాని మోదీ, అమిత్ షా, విష్ణు దేవ్ సాయి, విజయ్ శర్మ ఆదేశాలతోనే మావోయిస్టులపై దాడులు జరిగాయి. భద్రతా బలగాల విజయాల కోసం.. పెద్ద సంఖ్యలో మావోయిస్టుల మృతులను చిత్రీకరిస్తున్నారు. శత్రుదేశాలపై యుద్ధం తరహాలో మావోయిస్టులపై దాడులకు పాల్పడుతున్నారు. భారీగా సాయుధ బలగాలను మోహరించి మారణహెూమాన్ని సృష్టిస్తున్నారు. యుద్ధ ట్యాంకులను మోహరిస్తున్నారు. వైమానిక దళానికి చెందిన గరుడ కమాండోలతో డ్రోన్లు, హెలికాఫ్టర్ల ద్వారా దాడులకు తెగబడుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల పట్ల ప్రజాసంఘాలకు, సానుభూతి పరులు అలర్ట్ గా ఉండాలి.

## కవిత బెయిల్ పిటిషన్ విచారణ వాయిదా



ఢిల్లీ లిక్కర్ పాలసీ సీబీఐ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్ పై ఢిల్లీ హైకోర్టు లో నేడు విచారణ జరిగింది.. విచారణలో భాగంగా కవిత బెయిల్ పిటిషన్ పై సీబీఐకి నోటీసులు జారీ చేసింది కోర్టు.. అనంతరం విచారణను ఈ నెల 24కి వాయిదా వేసింది..కాగా, ఇప్పటికే లిక్కర్ పాలసీ ఈడీ కేసులో కవిత బెయిల్ పిటిషన్ పై మే 10న ఈడీకి నోటీసులు ఇచ్చింది ఢిల్లీ హైకోర్టు. ఈడీ, సీబీఐ రెండు కేసుల్లో కవిత బెయిల్ పిటిషన్ల విచారణను ఈ నెల 24న చేపట్టనున్నట్లు ఢిల్లీ హైకోర్టు తెలిపింది.%కాగా ఈ కేసులో మార్చి 15వ తేదిన కవితను ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు.. ఆ తర్వాత ఇదే కేసులో ఏప్రిల్ 11వ తేదిన సిఐడి ఆమెను అరెస్ట్ చేసింది. అప్పటి నుంచి జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా తీహార్ జైలులో ఉంటున్నారు కవిత . ఇక లిక్కర్ పాలసీ ఈడీ,సీబీఐ కేసుల్లో కవిత వేసిన బెయిల్ పిటిషన్లను మే 6న ట్రయల్ కోర్టు కొట్టి వేసింది. ట్రయల్ కోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టు ను ఆశ్రయించారు కవిత.

## 'సీతమ్మవారి జన్మస్థలంలో ఆలయం నిర్మిస్తాం'

2లో

# పన్నుల ఎగవేత పట్ల కఠినంగా వ్యవహరించాలి

ఆదాయం పెరిగేందుకు అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు.అవసరమైన సంస్కరణలు చేపట్టాలని ఆదేశించారు. శాఖాపరమైన లొసుగులు లేకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని ఆదేశించారు. రాష్ట్రానికి ప్రధానంగా ఆదాయం తెచ్చిపెట్టే వాణిజ్య పన్నులు, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, ఎక్సైజ్, మైనింగ్ విభాగాల అధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు సచివాలయంలో సమావేశమయ్యారు.గత ఏడాది వచ్చిన ఆదాయం ఆశాజనకంగా లేదని ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై ప్రతి నెలా ఆదాయ పెంపును సమీక్షించుకోవాలని అధికారులను అప్రమత్తం చేశారు. బడ్జెట్లో పొందుపరిచిన వార్షిక లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఏ నెలకానెలా మంత్లీ టార్గెట్ ను నిర్దేశించుకొని రాబడి సాధించేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా రాష్ట్రానికి రాబడి తెచ్చిపెట్టే జీఎస్టీ ఎగవేత లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.జీఎస్టీ కలెక్షన్ పెంచేందుకు పక్కాగా ఫీల్డ్ ఇన్స్పెక్షన్, ఆడిటింగ్ జరగాలని సూచించారు. జీఎస్టీ ఎగవేతదారులు ఎంతటివారైనా ఉపేక్షించకుండా, నిక్కచ్చిగా పన్ను వసూలు చేయాలని ఆదేశించారు. వాణిజ్య శాఖలో ఇంతకాలం జరిగిన పొరపాట్లు పునరావృతం కావద్దని, జీఎస్టీ రిటర్న్ పేరిట వెలుగులోకి వస్తున్న అవినీతి అక్రమాలకు తావు లేకుండా వ్యవహరించాలని అధికారులను హెచ్చరించారు.గత ఆర్థిక సంవత్సరంలో ఎన్నికల సీజన్లో మద్యం అమ్మకాలు, విక్రయాలు ఎక్కువగా జరిగినా లక్ష్యానికి అనుగుణంగా ఆదాయం పెరగకపోవటానికి కారణాలను సీఎం ఆరా తీశారు. అక్రమంగా మద్యం రవాణా, పన్ను ఎగవేత లేకుండా కట్టుదిట్టంగా చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు.

హైదరాబాద్తో పాటు రాష్ట్రంలో అన్ని చోట్ల భూములు, స్థిరాస్తుల రేట్లు భారీగా పెరిగాయి. కానీ అదే స్థాయిలో రెవిన్యూ రాబడుల్లో రిజిస్ట్రేషన్లు, స్టాంపుల ద్వారా వచ్చే ఆదాయం పెరగలేదని ఈ సందర్భంగా చర్చ జరిగింది.

చాలా చోట్ల భూముల మార్కెట్ విలువకు, వాస్తవ క్రయ విక్రయాల రేట్లకు పొంతన లేకపోవటం ప్రధాన కారణమనే చర్చ జరిగింది. గత ప్రభుత్వం 2021లో భూముల విలువను, రిజిస్ట్రేషన్ ఛార్జీలను పెంచింది. ఇప్పటికీ చాలాచోట్ల భూముల మార్కెట్ విలువకు, క్రయ విక్రయ ధరలకు భారీ తేడా ఉంది. నిబంధనల ప్రకారం ఏడాదికోసారి భూముల మార్కెట్ విలువను సవరించాల్సి ఉంటుంది. ఈ ధరల సవరణకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.ఎక్కడెక్కడ, ఏయే ప్రాంతాల్లో ధరలను సవరించాలి, వ్యవసాయ భూములు, ఖాళీ స్థలాలు, ప్లాట్లు, అపార్ట్మెంట్లు.. వేటికి ఎంత సవరించాలనేది శాస్త్రీయంగా నిర్ధారణ జరగాలని, రిజిస్ట్రేషన్ స్టాంపుల విభాగం నిబంధనలను పక్కాగా పాటించాలని సీఎం చెప్పారు. రాష్ట్ర రాబడి పెంపుతో పాటు స్థిరాస్తి, నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించేందుకు వీలుగా భూముల మార్కెట్ ధరల సవరణ జరగాలని ముఖ్యమంత్రి సూచించారు.

ఇతర రాష్ట్రాలతో పోలిస్తే స్టాంప్ డ్యూటీ ఎంత మేరకు ఉంది.. తగ్గించాలా.. పెంచాలా.. అనేది కూడా అధ్యయనం చేయాలని సూచించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉద్యోగుల కొరత లేకుండా సర్దుబాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే చాలాచోట్ల అద్దె భవనాల్లో ఉన్నాయని, రిజిస్ట్రేషన్లకు వచ్చే వాళ్లు ఇప్పటికే చెట్ల కింద నిలబడే ఉంటున్నారని చర్చకు వచ్చింది.

పబ్లిక్ యుటిలిటీకి సేకరించిన స్థలాలను గుర్తించి కొన్నిచోట్ల అధునాతనంగా మోడల్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు నిర్మించాలని, అందుకు సన్నాహాలు చేయాలని సీఎం చెప్పారు. సామాన్యులకు, చిన్న చిన్న నిర్మాణాలకు ఇసుక కొరత రాకుండా చూడాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇసుక ద్వారా వచ్చే ఆదాయం పెరగాలంటే అక్రమ రవాణాను, లీకేజీలను ఎక్కడికక్కడ అరికట్టాలని ఆదేశించారు

# కరెంట్ కోతలు ప్రభుత్వ వైఫల్యమే - మాజీ మంత్రి హరీశ్ రావు

అందరూ తనలాగే కుట్రలు, కుతంత్రాలు పన్నుతారనే భ్రమల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని, కానీ అలాంటి ఆలోచనలు మానుకొని ఆయన పాలనపై దృష్టి సారించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. విద్యుత్ కోతల విషయంలో ప్రభుత్వ ఉద్యోగులపై, తనపై ముఖ్యమంత్రి రెడ్డి చేసిన ఆరోపణల మీద తీవ్రంగా స్పందించారు. విద్యుత్ ఉద్యోగులపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు.గురువారంఆయన మీడియాతో మాట్లాడుతూకరెంట్ కోతల విషయంలో ముఖ్యమంత్రి తన ప్రభుత్వ వైఫల్యాలను అంగీకరించకుండా ప్రతిపక్షాలు, విద్యుత్ ఉద్యోగుల మీద అభాండాలు వేయడం విడ్డూరమన్నారు. విద్యుత్ రంగ వైఫల్యాలపై సీఎం చేసిన వ్యాఖ్యలు ఆడరాక మద్దెల ఓడు అన్నట్టుగా ఉందన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు.ఇరవై నాలుగు గంటలూ నిరంతర విద్యుత్ అందించేందుకు బీఆర్ఎస్ హయాంలోనే ప్రభుత్వ విద్యుత్ ఉద్యోగుల సహకారంతో పటిష్ఠమైన వ్యవస్థను నిర్మించినట్లు తెలిపారు. రెప్పపాటు కాలం కూడా కరెంట్ కోతలు లేని ఏకైక రాష్ట్రంగా తెలంగాణను నిలిపామని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 5 నెలల్లోనే ఆ వ్యవస్థను కుప్పకూల్చిందని ధ్వజమెత్తారు. వ్యవసాయ, పారిశ్రామిక, గృహ అవసరాలకు సరిపోయేలా విద్యుత్ సరఫరా చేశామన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్షాలు, విద్యుత్ ఉద్యోగులపై నిరాధార ఆరోపణలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వానికి నెపాన్ని ఉద్యోగుల పైకి నెట్టాలనే ఆలోచన తప్ప%% విద్యుత్ కోతల లేకుండా సరిదిద్దాలనే ఆలోచన లేదన్నారు. విద్యుత్ ఉద్యోగులను నిందించే చిల్లర చేష్టలు మానుకోవాలని హితవు పలికారు. కాగా, విద్యుత్ కోతలకు కొందరు విద్యుత్ ఉద్యోగులే కారణమని, హరీశ్ రావు వారితో పవర్ కట్స్ చేయిస్తున్నారని రేవంత్ రెడ్డి ఇటీవల అన్నారు.అందరూ తనలాగే కుట్రలు, కుతంత్రాలు పన్నుతారనే భ్రమల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని, కానీ అలాంటి ఆలోచనలు మానుకొని ఆయన పాలనపై దృష్టి సారించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. విద్యుత్ కోతల విషయంలో ప్రభుత్వ ఉద్యోగులపై, తనపై ముఖ్యమంత్రి రెడ్డి చేసిన ఆరోపణల మీద తీవ్రంగా స్పందించారు. విద్యుత్ ఉద్యోగులపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు.గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... కరెంట్ కోతల విషయంలో ముఖ్యమంత్రి తన ప్రభుత్వ వైఫల్యాలను అంగీకరించకుండా ప్రతిపక్షాలు, విద్యుత్ ఉద్యోగుల మీద అభాండాలు వేయడం విడ్డూరమన్నారు. విద్యుత్ రంగ వైఫల్యాలపై సీఎం చేసిన వ్యాఖ్యలు ఆడలేక మద్దెల ఓడు అన్నట్టుగా ఉందన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. .ఇరవై నాలుగు గంటలూ నిరంతర విద్యుత్ అందించేందుకు... బీఆర్ఎస్ హయాంలోనే ప్రభుత్వ విద్యుత్ ఉద్యోగుల సహకారంతో పటిష్ఠమైన వ్యవస్థను నిర్మించినట్లు తెలిపారు. రెప్పపాటు కాలం కూడా కరెంట్ కోతలు లేని ఏకైక రాష్ట్రంగా తెలంగాణను నిలిపామని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం5 నెలల్లోనే ఆ వ్యవస్థను కుప్పకూల్చిందని ధ్వజమెత్తారు. వ్యవసాయ, పారిశ్రామిక, గృహ అవసరాలకు సరిపోయేలా విద్యుత్ సరఫరా చేశామన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్షాలు, విద్యుత్ ఉద్యోగులపై నిరాధార ఆరోపణలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వానికి నెపాన్ని ఉద్యోగుల పైకి నెట్టాలనే ఆలోచన తప్ప... విద్యుత్ కోతలు లేకుండా సరిదిద్దాలనే ఆలోచన లేదన్నారు. విద్యుత్ ఉద్యోగులను నిందించే చిల్లర చేష్టలు మానుకోవాలని హితవు పలికారు. కాగా, విద్యుత్ కోతలకు కొందరు విద్యుత్ ఉద్యోగులే కారణమని, హరీశ్ రావు వారితో పవర్ కట్స్ చేయిస్తున్నారని రేవంత్ రెడ్డి ఇటీవల వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే!

# అగ్రరాజ్యం..అభిజాత్యం..!

ఇరాన్లోని చాబహార్ రేవుకు సంబంధించి భారత్ కుదుర్చుకున్న ఒప్పందంపై అమెరికా అభ్యంతరం వ్యక్తం చేయడాన్ని మన విదేశాంగ మంత్రి జైశంకర్ తిప్పి కొట్టి భారత సార్వభౌమాధికారాన్ని మరోసారి గుర్తు చేశారు. అమెరికాతో మన దేశానికి వ్యూహాత్మక భాగ స్వామ్యం ఉన్నందున ఇంకే దేశంతోనూ ఎలాంటి ఒప్పందాలు చేసుకోరాదని ఆంక్షలను విధించడం అగ్ర రాజ్యం అభిజాత్యానికి నిదర్శనం. అలాగే,ఇరాన్తో తమ కు ద్వైపాక్షికంగా సమస్యలుంటే ఉండవచ్చు, కానీ, ఏ ఇతర దేశమూ ఇరాన్తో వ్యాపార సంబంధాలు పెట్టు కోరాదని ఆదేశించడం అగ్రరాజ్యం దురహంకార ధోర ణికి నిదర్శనం.

స్వేచ్ఛా వాణిజ్యం అమలులోకి వచ్చిన తర్వాత వివిధ దేశాలు తమ ప్రయోజనాలకు అనుగు ణంగా ఒప్పందాలు చేసుకోవడం ఆనవాయితీ అ యింది.చాబహార్ ప్రాజెక్టు విషయంలో అమెరికా సంకుచితంగా ప్రవర్తించడం మానుకోవాలంటూ మన విదేశాంగ మంత్రి జైశంకర్ చేసిన ప్రకటన హెచ్చరిక వం టిదే.ఇదే చాబహార్ ప్రాజెక్టు గురించి అమెరికా గతంలో ప్రశంసలు కురిపించింది. అయితే, ఇరాన్పై ఆంక్షలు ఉన్నందున ఆ దేశంతో చేసుకునే ద్వైపాక్షిక ఒప్పందాన్ని ఏ దేశమైనా చేసుకుంటే ఆంక్షల చట్రంలో ఇరుక్కు పోతుందని అమెరికా హెచ్చరించింది.అమెరికా అధ్యక్షునిగా డొనాల్డ్ ట్రంప్ ఉన్నప్పుడు కూడా ఇలాంటి హెచ్చరికలు చేశారు.ఇరాన్ నుంచి చమురు కొనవద్దని హూంకరించారు.ఇంధనం కొనుగోలుకు సంబంధించి ఏ దేశమూ మనలను ఇంత తీవ్రంగా హెచ్చరిం చలేదు. ఉక్రెయిన్పై రష్యా దాడి కొనసాగించడాన్ని మన దేశం వ్యతిరేకిస్తోంది.అయినప్పటికీ రష్యా నుంచి మన దేశం చమురును దిగుమతి చేసుకుంటోంది.పైగా ధర విష యంలో రష్యాకల్పించిన వెసులుబాటును ఉపయో గించుకుని మరీ చమురును దిగుమతి చేసుకుం టోంది. దీనిపై అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు బైడెన్ చేసిన హెచ్చరి కను మన దేశం లెక్క చేయలేదు.ద్వైపాక్షిక ఒప్పందాలు చేసుకున్న దేశాలకు ఆ స్వేచ్ఛ ఉంటుంది.చాబహార్ రేవు నిర్మాణం విషయంలో మన దేశం ఆసక్తి చూపడానికి కారణం ఉంది.రష్యా నుంచి గ్యాస్ దిగుమతికి ఇది ఎం తో దోహదం చేస్తుంది. అఫ్గనిస్తాన్తో వాణిజ్య సంబం ధాలు మరింత సులభతరం అవుతాయి.సులభతర వాణి జ్యానికి ఇప్పుడు అన్ని దేశాలూ నౌకా రవాణాకి మార్గా లను అన్వేషిస్తున్నాయి. ఉక్రెయిన్పై రష్యా దాడి వల్ల నౌకా వాణిజ్యానికి ఇబ్బందులు ఏర్పడ్డాయి.వాటిని పరిష్కరించుకునేందుకు కూడా మన దేశం కృషి చేస్తోంది. ఇరాన్తో వాణిజ్యం విషయంలో అమెరికా విధించే ఆంక్షలు మనకు చాలా విధాలుగా నష్టాన్ని కలిగిస్తాయి. ఇరాన్తో దశాబ్దాలుగా వాణిజ్య సంబం ధాలు కొనసాగుతున్నాయి. అమెరికా ఆధిపత్య ధోరణిని ఇప్పుడు చైనా అనుకరిస్తోంది.అమెరికా తర్వాతి స్థా నాన్ని ఆక్రమించడం కోసం ప్రయత్నిస్తోంది.చైనా కూ డాఈ మాదిరి ఆంక్షలు విధిస్తోంది.అయితే, ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులలో ఇలాంటి ఆంక్షలు, ఆదేశాలు చెల్లుబాటు కావు. అమెరికా ,చైనాల ఏక పక్ష ధోరణులను ప్రపంచ దేశాలు క్రమంగా గ్రహిస్తున్నాయి. చాబహార్ రేవు ఒప్పందం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి. నార్త్సౌత్ కారిడార్ని ఉపయోగించి పాక్తో సంబంధం లేకుండా అఫ్గనిస్తాన్, మధ్య ఆసియా దేశాల తో వాణిజ్యం చేయవచ్చు.చాబహార్ రేవు ఒప్పందం 2003లోనే కుదిరింది.అయితే, అమెరికా మోకాలడ్డడం వల్ల వాయిదా పడుతూ వస్తోంది. అయితే, ఇరాన్ అణు కార్యక్రమాన్ని బూచిగా చూపించి ఈ ఒప్పందం అమలులోకి రాకుండా అమెరికా అడ్డుకుంది.పోర్టు అండ్ మారిటైమ్ ఆర్గనైజేన్ ఆఫ్ ఇరాన్తో మన దేశం ఈ ఒప్పందం కుదుర్చుకుంది. 120 మిలియన్ డాలర్ల పెట్టుబడులతోపాటు అదనంగా 250 మిలియన్ డాలర్ల రుణాన్ని సమకూర్చనుంది.సులభతర వాణి జ్యానికి ఇప్పుడు అన్ని దేశాలూ నౌకా రవాణాకి మార్గా లను అన్వేషిస్తున్నాయి. ఉక్రెయిన్పై రష్యా దాడి వల్ల నౌకా వాణిజ్యానికి ఇబ్బందులు ఏర్పడ్డాయి.వాటిని పరిష్కరించుకునేందుకు కూడా మన దేశం కృషి చేస్తోంది. ఇరాన్తో వాణిజ్యం విషయంలో అమెరికా విధించే ఆంక్షలు మనకు చాలా విధాలుగా నష్టాన్ని కలిగిస్తాయి. ఇరాన్తో దశాబ్దాలుగా వాణిజ్య సంబం ధాలు కొనసాగుతున్నాయి. అమెరికా ఆధిపత్య ధోరణిని ఇప్పుడు చైనా అనుకరిస్తోంది.అమెరికా తర్వాతి స్థా నాన్ని ఆక్రమించడం కోసం ప్రయత్నిస్తోంది.చైనా కూ డాఈ మాదిరి ఆంక్షలు విధిస్తోంది.అయితే, ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులలో ఇలాంటి ఆంక్షలు, ఆదేశాలు చెల్లుబాటు కావు. అమెరికా ,చైనాల ఏక పక్ష ధోరణులను ప్రపంచ దేశాలు క్రమంగా గ్రహిస్తున్నాయి. చాబహార్ రేవు ఒప్పందం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి. నార్త్సౌత్ కారిడార్ని ఉపయోగించి పాక్తో సంబంధం లేకుండా అఫ్గనిస్తాన్, మధ్య ఆసియా దేశాల తో వాణిజ్యం చేయవచ్చు.చాబహార్ రేవు ఒప్పందం 2003లోనే కుదిరింది.అయితే, అమెరికా మోకాలడ్డడం వల్ల వాయిదా పడుతూ వస్తోంది. అయితే, ఇరాన్ అణు కార్యక్రమాన్ని బూచిగా చూపించి ఈ ఒప్పందం అమలులోకి రాకుండా అమెరికా అడ్డుకుంది.పోర్టు అండ్ మారిటైమ్ ఆర్గనైజేన్ ఆఫ్ ఇరాన్తో మన దేశం ఈ ఒప్పందం కుదుర్చుకుంది.

## ప్రత్యేక కోర్టు విచారణకు స్వీకరిస్తే.. ఈడీ అరెస్ట్ చేయొద్దు : సుప్రీం



మనీలాండరింగ్ కేసుల్లో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అరెస్ట్ ప్రక్రియకు సంబంధించి సుప్రీం కోర్టు గురువారం కీలక ఉత్తర్వులు వెలువరించింది. మనీలాండరింగ్ ఫిర్యాదుపై ప్రత్యేక కోర్టు విచారణకు స్వీకరించిన తరువాత ఆ కేసులో నిందితుడిని ఈడీ అధికారులు అరెస్ట్ చేయకూడదని వెల్లడించింది. ఒకవేళ సదరు నిందితుడిని కస్టడీ లోకి తీసుకోవాలంటే దర్యాప్తు సంస్థ (ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ ) ప్రత్యేక కోర్టు అనుమతి తీసుకోవాల్సిందేనని స్పష్టం చేసింది. " పీఎంఎల్ఏ చట్టం సెక్షన్ 44 కింద దాఖలైన మనీలాండరింగ్ ఫిర్యాదులను ప్రత్యేక కోర్టు విచారణకు స్వీకరిస్తే కనుక, ఆ కేసుల్లో నిందితుడిగా చూపించిన వ్యక్తిని సెక్షన్ 19 కింద అరెస్ట్ చేసే అధికారం ఈడీకి ఉండదు.ఈ కేసులో ప్రత్యేక కోర్టు జారీ చేసిన సమన్లకు నిందితుడు న్యాయస్థానం ఎదుట హాజరైతే దాన్ని కస్టడీలో ఉన్నట్టుగా పరిగణించకూడదు. ఒకవేళ తదుపరి విచారణ కోసం ఆ వ్యక్తిని ఈడీ కస్టడీకి తీసుకోవాలనుకుంటే అప్పుడు దర్యాప్తు సంస్థ ప్రత్యేక కోర్టులో దరఖాస్తు చేసుకోవాలి. దీనిపై న్యాయస్థానం విచారణ జరుపుతుంది. ఈడీ కారణాలతో కోర్టు సంతృప్తి చెందితేనే కస్టోడియల్ విచారణకు అనుమతిస్తుంది " అని సుప్రీం కోర్టు ధర్మాసనం వెల్లడించింది. మనీలాండరింగ్ కేసుల్లో ఈడీ స్వాధీనం చేసుకున్న మెటీరియల్ ఆధారంగా ఓ వ్యక్తి నేరానికి పాల్పడ్డాడని దర్యాప్తు సంస్థ విశ్వసిస్తే అప్పుడు సెక్షన్ 19 కింద నిందితుడిని అరెస్ట్ చేసే అధికారం ఉంటుంది. అయితే అరెస్టుకు గల కారణాలను ఈడీ సదరు వ్యక్తికి వీలైనంత త్వరగా తెలియజేయాల్సి ఉంటుంది.

## 4 దశలలో మొత్తం 66.95 శాతం పోలింగ్

**- ఓటింగ్‌లో పాల్గొన్న 45.10 కోట్ల మంది - 4వ దశలో 69.16 పోలింగ్ నమోదు - తాజా గణాంకాలు వెల్లడించిన ఇసి**



**న్యూఢిల్లీ:** మొత్తం నాలుగు దశల లోక్‌సభ ఎన్నికలలో కలిపి 66.95 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని ఎన్నికల కమిషన్ గురువారం ప్రకటించింది. ప్రస్తుతం కొనసాగుతున్న ఎన్నికల ప్రక్రియలో దాదాపు 97 కోట్ల ఓటర్లలో 45.10 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని ఇసి ఒక ప్రకటనలో తెలిపింది. రానున్న మిగిలిన లోక్‌సభ ఎన్నికల దశలలో ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఇసి పిలుపునిచ్చింది. మే 13న జరిగిన నాలుగవ దశ పోలింగ్‌లో 69.16 ఓటింగ్ శాతం నమోదైనట్లు తాజా గణాంకాలను ఇసి వెల్లడించింది. 2019 లోక్‌సభ ఎన్నికలలో ఇదే దశతో పోలిస్తే 3.65 శాతం అధిక ఓటింగ్ ఈసారి నమోదైందని తెలిపింది.మూడవ దశలో 65.68 శాతం పోలింగ్ నమోదైందని, 2019 లోక్‌సభ ఎన్నికల మూడవ దశలో 68.4 శాతం ఓటింగ్ శాతం నమోదైందని ఇసి వెల్లడించింది. ఏప్రిల్ 26న జరిగిన రెండవ దశ ఎన్నికలలో 66.71 శాతం పోలింగ్ నమోదు కాగా 2019 ఎన్నికలలో ఇది 69.64 శాతమని తెలిపింది.

ఏప్రిల్ 19న జరిగిన తొలి దశ ఎన్నికలలో 66.14 శాతం ఓటింగ్ నమోదు కాగా గత ఎన్నికల తొలి దశలో 69.43 శాతం పోలింగ్ నమోదైందని ఇసి వివరించింది.

మిగిలిన మూడు దశల పోలింగ్‌లో ఓటర్లు పెద్ద ఎత్తున పాల్గొనేందకు వారిలో చైతన్యం తీసుకురావడంపై దృష్టి సారించినట్లు ఇసి తెలిపింది. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారులకు ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఇసి పేర్కొంది. మొదటి నాలుగు దశలలో 23 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలోని మొత్తం 379 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరిగాయి.

## సీఏఏను ఎవరూ ఆపలేరు : మోడీ

చెప్పారు. ప్రజలంతా బీజేపీ, ఎన్డీఏ కూటమితోనే ఉన్నారని.. మూడోసారి బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ప్రధాని మోడీ చెప్పారు. సీఏఏ అమలులో భాగంగా కేంద్ర ప్రభుత్వం తొలి విడతలో 14 మందికి భారత పౌరసత్వం మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఈ చట్టానికి వ్యతిరేకంగా విపక్షాల వ్యాఖ్యలపై ప్రధాని మోడీ స్పందిస్తూ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలపై ధ్వజమెత్తారు. ఈ చట్టంపై ఆయా పార్టీలు అసత్యాలు ప్రచారం చేస్తున్నా యని ఉత్తరప్రదేశ్‌తోపాటు దేశమంతటా అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ఉత్తరప్రదేశ్ లోని అజంగఢ్‌లో ఎన్ని కల ప్రచారంలో పాల్గొన్న మోడీ విపక్షాలపై ధ్వజమెత్తారు. " దేశ విభజన, ఇతర కారణాలతో దేశంలో చాలా ఏళ్లుగా అనేక మంది శరణా ర్థులు జీవిస్తున్నారు. ఆ బాధితులకు కేంద్రం సీఏఏ ( పౌరసత్వం సవరణ చట్టం) ద్వారా పౌరసత్వం కల్పిస్తోంది. కానీ కాంగ్రెస్, ఎస్పీ ఈ చట్టంపై అసత్యాలు ప్రచారం చేస్తున్నాయి.అధికారం సాధిస్తే సీఏఏను రద్దు చేయడానికి ఇండియా కూటమి యోచిస్తోంది. కానీ అది ఎన్నటికీ జరగదు. ఈ చట్టాన్ని తొలగించడం అసాధ్యం. వారంతా మోసగాళ్లు (ప్రతిపక్ష నేతలను ఉద్దేశిస్తూ ) మతోన్మాద మంటల్లో దేశం కాలిపోయేలా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు" అని మోడీ ప్రతిపక్షాలపై పరోక్షంగా తీవ్ర విమర్శలు చేశారు.

సీఎఏ చట్టం ప్రకారం పాకిస్థాన్, బంగ్లాదేశం, అఫ్ఘానిస్థాన్ నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి సత్వరమే భారత పౌరసత్వాన్ని ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం నిబంధనల్ని రూపొందించిన సంగతి తెలిసిందే. 2014 డిసెంబరు 31 కంటే ముందు ఈ మూడు దేశాల నుంచి భారత్‌కు వలస వచ్చిన హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలకు ఇవి వర్తిస్తాయి.

## 'సీతమ్మవారి జన్మస్థలంలో ఆలయం నిర్మిస్తాం'



**సీతామడి:** బీహార్‌లోని సీతామఢిలో సీతమ్మవారి కోసం ఒక బహ్మాండమైన ఆలయాన్ని బిజెపి నిర్మిస్తుందని కేంద్ర హెూం మంత్రి అమిత్ సా గురువారం ప్రకటించారు. సీతామఢిలో గురువారం ఒక ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగిస్తూ బిజెపి ఓటు బ్యాంకుకు భయపడదని చెప్పారు. అయోధ్యలో ప్రధాని నరేంద్ర మోడీ రామాలయాన్ని నిర్మించారని, ఇక సీతమ్మవారి జన్మస్థానంలో ఆమెకు ఒక గొప్ప స్మారకాన్ని నిర్మించవలసి ఉందని ఆయన చెప్పారు.

రామాలయానికి దూరంగా ఉన్నవారు ఈ పనిచేయలేరని, సీతమ్మవారి జీవితం తరహాలోనే ఆదర్శవంతమైన ఆలయాన్ని నిర్మించగల శక్తి ప్రధాని మోడీకి, బిజెపికి మాత్రమే ఉందని ఆయన అన్నారు.బీహార్‌లోని 40 లోక్‌సభ నియోజకవర్గాలలో ఒకటైన సీతామఢిలో మే 30న ఐదవ దశ ఎన్నికల సందర్భంగా పోలింగ్ జరగనున్నది. ఇండియా కూటమిలో భాగమైన రాష్ట్రీయ జనతా దళ్(ఆర్‌జెడి) అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌పై అమిత్ షా ధ్వజమెత్తుతూ తన కుమారుడు తేజస్వి యాదవ్‌ను ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోపెట్టేందుకు లాలూ నేడు వెనుబడిన తరగతుల ను వ్యతిరేకించే కాంగ్రెస్ ఒడిలో కూర్చున్నారని ఆరోపించారు. వెనుకబడిన తరగతుల కోసం పాటుపడిన బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు భారత రత్న ఇవ్వాలని కాంగ్రెస్, ఆర్‌జెడి ఎన్నడూ భావించలేదని, కాని మోడీ ప్రభుత్వం ఆ పని చేసిందని అమిత్‌షా చెప్పారు. బీహార్‌కు వికాస్‌రాజ్ అవసరమని జంగల్‌రాజ్ కాదని ఆయన వ్యాఖ్యానించారు.

# తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది.



ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ.

పి.సైదులు
ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

# ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

- మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలుపుకు సహకరించాలి
- పట్టభద్రులకు కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ విజ్ఞప్తి



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే16:** కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ కోరారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అని అన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అరాచకలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు నుంచి ప్రజలకు వివరించిన నిజమైన జర్నలిస్టు అని అన్నారు. తీన్మార్ మల్లన్న ను కాంగ్రెస్ పార్టీ గుర్తించి, ఖమ్మం నల్గొండ వరంగల్, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. దీనిలో భాగంగానే ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఉన్న పట్టభద్రులను గుర్తించి ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు కార్యకర్త సైనికులగా పనిచేస్తూ తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఎమ్మెల్సీ ఓట్లు వేసే విధంగా సహకరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు చావా శివరామకృష్ణ పిలుపునిచ్చారు.

# గొర్రెల బాధితుల్ని ఆదుకోవాలి

- సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే16:** తిరుమలాయపాలెం మండలం రాజారం గ్రామానికి చెందిన 80 గొర్రెలు, కూసుమంచి మండలం లాల్ సింగ్ తండ లో గడ్డి మందు కొట్టిన పెసర సేను తిని దాదాపు 80 గొర్రెలు మరణించినాయి. పేదలైన బయన్న, కొమరయ్య, గాలయ్య, లింగయ్య, నరేష్ లు తీవ్రంగా నష్టపోయరని వెంటనే స్థానిక శాసనసభ్యులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించి బాధితులని తక్షణమే ఆదుకోవాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కోరారు. మరణించిన గొర్రెల దగ్గరికి బాధితులను ఓదార్చుట కొరకు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ బృందం వెళ్ళటం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి బాధితులను ఓదార్చడం జరిగింది. తక్షణమే బాధిత కుటుంబాలను ఆదుకోవాలని నష్టపోయిన గొర్రెల కాపరిల గొర్రెలకు దాదాపు 10 నుండి 15 లక్షల నష్టం జరిగిందని ఈ నష్టన్ని మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే గొర్రెల కాపరులకు అందించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.ఐ

# తొర్రూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),మే16:** డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి దోస్తు విధానంలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని తొర్రూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రాములు తెలిపారు. గురువారం కళాశాలలో జరిగిన సమావేశంలో వివరాలను ఆయన వెల్లడించారు. కళాశాలలో బిఎస్సి డైరీ, బిఎస్సి సెరికల్చర్, జనరల్ , కంప్యూటర్, బీకాం కంప్యూటర్, బీఎస్సీ ఫిజికల్ సైన్స్‌లో అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్య బోధన, ఎన్ఎస్ఎస్ సేవా విభాగం, పోటీ పరీక్షలు ఉద్యోగార్దులకు ప్రత్యేక శిక్షణ, అధునాతన కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ సౌకర్యం తోపాటు ఉపకార వేతనాలు అందించడం జరుగుతుందన్నారు. కళాశాలలో ఉచితంగా దోస్తు ఆన్లైన్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. అడ్మిషన్ కొరకు విద్యార్థులు పదవ తరగతి , ఇంటర్మీడియట్ మెమో, కులము, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డుకు అనుసంధానమైన ఫోన్ నెంబర్, ఇంటర్మీడియట్ వరకు బోనఫైడ్ సర్టిఫికెట్లు తమ వెంట తెచ్చుకోవాలని తెలిపారు. ఈ విషయాన్ని విద్యార్థులు గమనించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ పొందాలన్నారు. పూర్తి వివరాలకు కళాశాల దోస్తు సమన్వయకర్త డి సునీత 9989749066 ను సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగ పరుచుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.

# అకాల వర్షంతో కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం



**తొలి అక్షరం/పాపాన్నపేట,మే16:** పాపాన్నపేట మండల కేంద్రమైన పాపన్నపేటలో అకాల వర్షాలు రైతన్నలను ఆగమాగం చేస్తూ తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. గురువారం మధ్యాహ్నం 3 గంటల నుండి 4 గంటల వరకు ఈదురు గాలులు తో కూడిన భారీ వర్షం కురవడంతో కొనుగోలు కేంద్రాల్లో రైతులు వేసిన ధాన్యం కుప్పలు వర్షానికి పూర్తిగా తడిసి ముద్దయ్యాయి. వరి ధాన్యం కుప్పలపై రైతులు టార్పాలిన్ కవర్లు కప్పి ఉంచినప్పటికీ గంట పాటు కురిసిన భారీ వర్షానికి వరి ధాన్యపు కుప్పల చుట్టూ నీరు చేరి వరి ధాన్యం పూర్తిగా తడిసింది. అంతే కాకుండా తూకం వేసిన వరి ధాన్యం బస్తాలు సైతం భారీ వర్షానికి తడిసి ముద్దయ్యాయి. అకాల భారీ వర్షం కురవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తమకు భారీగా నష్టం వాటిల్లుతుందని, కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం నెల రోజులు గడుస్తున్నా కొనుగోళ్లలో జాప్యం జరుగుతూ ఉండడమే కాకుండా అకాల వర్షాలతో అన్నదాతలకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నప్పటికీ అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తడిసిన వరిధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



# జీవనజ్యోతి బీమా చెక్కు అందజేసిన మేనేజర్ రవి కిరణ్



**తొలి అక్షరం/పర్వతగిరి,మే16:** పర్వతగిరి మండలంలోని మోత్యా తండా గ్రామానికి చెందిన బాదావత్ నరేష్ గత కొంతకాలం కింద మరణించగా అతను కెనరా బ్యాంక్ అన్నారం షరీఫ్ శాఖలో అకౌంట్ కలిగి ఉండి, కేంద్ర ప్రభుత్వం అందించే ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకంలో 436 రూపాయలు చెల్లించి ఇన్సూరెన్స్ చేపించుకున్నాడు. ఆ ఇన్సూరెన్స్ కు సంబంధించిన బీమా రెండు లక్షల రూపాయలను బ్యాంకు మేనేజర్ రవికిరణ్ గురువారం రోజు నామిని అయిన అతని భార్య బాదావత్ మమతకు అందించారు. ఈ సందర్భంగా మేనేజర్ రవి కిరణ్ మాట్లాడుతూ.. బ్యాంక్ ఎకౌంటు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వం అందించే ఇన్సూరెన్స్ పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాలలో అతి తక్కువ ప్రీమియంతో చెల్లించి సభ్యులుగా చేరాలని ఈ ఇన్సూరెన్స్ పథకాల వల్ల సహజ మరణం చెందినట్లయితే జీవన్ జ్యోతి పథకం వల్ల రెండు లక్షల రూపాయలు ప్రమాద మరణం సంభవించినట్లయితే సురక్ష బీమా యోజన పథకం ద్వారా బీమా రూపాయలు రెండు లక్షలు కేంద్ర ప్రభుత్వంవారు అందిస్తున్నారని ఈ పథకాలను బ్యాంక్ అకౌంట్ కలిగిన 18 నుంచి 70 సంవత్సరాల వయసు కలిగిన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. అదేవిధంగా బ్యాంకులు అందించే అటల్ పెన్షన్ యోజన సుకన్య సమృద్ధి యోజన పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ మహేష్, క్లర్క్ తిరుపతి, బ్యాంక్ సిబ్బంది రామస్వామి, రమాదేవి, వర్ధన్నపేట ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు కమలాకర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వ్యవసాయ రైతులకు పెట్టుబడి ఆసరా కల్పించాలి

- ఆదివాసీ ఉద్యమ నాయకుడు పూనెం రమేష్ - మహిళ మండల సమైక్య ల ద్వారా రైతులకు రుణాలు అందించాలి
- దళారుల నుండి రైతులను ఆదుకోవాలి - రైతుల పట్ల ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలి





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),మే16:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల పరిధిలోని వ్యవసాయ రైతుల కోసం స్థానిక ఎమ్మార్వో, ఎంపీడీఓ లకు వినతి పత్రం అందజేసిన ఆదివాసీ ఉద్యమ నాయకుడు పూనెం రమేష్. ఆదివాసీ రైతులు వ్యవసాయ పెట్టుబడుల విషయంలో చాలా ఇబ్బందులు పడుతున్నారని, వ్యవసాయానికి ఆర్థికంగా లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో అధిక వడ్డీలకు దళారుల దగ్గర నుంచి అప్పులు చేసి పండిస్తున్నారని, కొందరు పుస్తెలు, బంగారము తాకట్టు పెట్టి వ్యవసాయానికి పెట్టుబడి పెట్టి పండించినా ఫలితం ఉండడం లేదని ఇలా రకరకాలుగా రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్న సంగతి అందరికీ తెలిసిన విషయమేనని ఒక రైతు కుటుంబంలో పుట్టి, రైతు కష్టాన్ని, రైతు కన్నీటిని, రైతు పడుతున్న బాధల్ని తెలిసిన ఆదివాసీ ఉద్యమ నాయకుడు ప్రముఖ జర్నలిస్ట్ అయినటువంటి పూనెం రమేష్ చలించి, ఏదో ఒక రకంగా రైతులకు తనవంతు భరోసా కల్పించాలనే దిశగా స్థానిక ప్రభుత్వ అధికారులకు వినతి పత్రం అందించారు. ప్రతి సంవత్సరం ఆదివాసీ గిరిజన రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని వడ్డీ వ్యాపారస్తులు అధిక శాతం వడ్డీలతో రైతు పంటకు పెట్టుబడి పెట్టి, ఆ పంట చేతికి రాగానే దళారులు వారు నిర్ధారించిన రేటుకి పండించిన రైతు పంటను తీసుకోవడంతో, గిరిజన రైతులు దళారుల చేత మోసపోతున్నారు. దళారుల భారీ నుండి గిరిజన రైతులను ఆదుకోవడం కోసం ఆర్థిక వెసులు బాటు కల్పించి, మహిళా మండల సమైక్యల ద్వారా.. తక్కువ వడ్డీతో రుణాలు అందించాలని, పెట్టుబడికి ఇచ్చినటువంటి రుణాలను తిరిగి గిరిజన రైతుల నుండి వసూలు చేసుకునేలా అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి, రైతులను ఆర్థికంగా ప్రోత్సాహం అందించాలని, మరియు గ్రామాలలో రైతు వేదికలు నిర్వహించి, ప్రతి ఒక్క రైతుకు పెట్టుబడి రుణం ఎంత అవసరమో అంత రైతులకు ఇప్పించే విధంగా అధికారులు చూడాలని, మండలంలోని గిరిజన రైతులకు తప్పనిసరిగా సంబంధిత సిబ్బందితో (ఐకేపి) ప్రత్యేక బాధ్యత తీసుకుని వ్యవసాయ పంటలు పండించుకునేలా ప్రతి రైతుకు ఆర్థిక అవకాశం కల్పించాలని అధికారులను కోరడమైనది. ఈ సందర్భంగా స్థానిక తహాశీల్దార్, ఎంపీడీఓ లు సానుకూలంగా స్పందించి, ఇట్టి విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు సాయం అందేలా కృషి చేస్తామని, రైతు లేనిదే మనము లేమని తెలియజేస్తూ.. రైతు సంక్షేమం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తప్పకుండా రైతులకు రుణాలు మంజూరు అయ్యేలా చూస్తామని అన్నారు.

# డెంగ్యూ నివారణపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం




- డాక్టర్ దుర్గా భవాని

**తొలి అక్షరం/పినపాక,మే16:** డెంగ్యూ నివారణపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని డాక్టర్ దుర్గా భవాని తెలిపారు. గురువారం పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో జాతీయ డెంగ్యూ దినోత్సవం, డెంగ్యూ నివారణా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సంద్భంగా డాక్టర్ దుర్గా భవాని మాట్లాడుతూ.. సమాజ భాగస్వామ్యంతో డెంగ్యూ వ్యాధిని నివారిద్దం అనే నినాదం తో ప్రతి ఒక్కరు ముందుకెళ్ళాలన్నారు. డెంగ్యూ వ్యాధి రాకుండా, దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరూ దోమ తెరలు వాడాలని సూచించారు. రానున్న వర్షాకాలం లో ప్రజలు మరింత అప్రమత్తం గా ఉండాలన్నారు. ఇంటి ఆవరణ లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని సూచించారు. అన్ని ప్రాథమిక కేంద్రాలు, ఉప కేంద్రాలు, పల్లె దవాఖానాల్లో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని నిర్వహించామన్నారు. డెంగ్యూ నివారణలో భాగంగా గ్రామాల్లో పంచాయతీ సిబ్బంది సహకారంతో దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆశ్రమ హాస్టల్ లలో దోమల నివారణ మందులను పిచికారీ చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# పిడుగుపాటుతో మేకలు మృతి





**తొలి అక్షరం/పాపన్నపేట,మే16:** పిడుగుపాటుతో పది మేకలు మృతి చెందిన సంఘటన పాపన్నపేట మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన హనుమంతు మేకలు కాపాడానికి గురువారం కొత్తపల్లి శివారు వైపు వెళ్ళాడు. ఆకస్మాత్తుగా వర్షం పడటం వలన హనుమంతు, మేకలు వేరు వేరు ప్రదేశాల్లో ఉన్నారు. శివారులో చెట్టు కింద ఉన్న పది మేకలు పిడుగు పాటుకి గురై మృతి చెందాయి. వర్షం తగ్గిన తరువాత తిరిగి హనుమంతు చెట్టు దగ్గరికి వచ్చి చూసేవారికి మేకలు దీనవస్థలో పడి ఉన్నాయి. ఈప్రమాద సంఘటన అధికారులకు తెలువడంతో స్థానిక తహసీల్దార్ కార్యాలయ అధికారులు (ఆర్ఐ) ఘటన స్థలికి చేరుకొని పరిశీలించి పంచనామా నిర్వహించారు.


# అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపును సీజ్ చేసిన అధికారులు





**తొలి అక్షరం/మిర్యాలగూడ,మే16:** నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం తక్కెలపాడు గ్రామ శివారులో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను డంపింగ్ చేసి తక్కెలపాడు గ్రామ శివారులో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 8 నుండి 10 డంపుల ఇసుక (160) ట్రిప్పులను, నల్గొండ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం, మిర్యాలగూడ ఆర్డీవో, ఏడి మైన్స్ ఆధ్వర్యంలో ఇసుక డంపులను సీజ్ చేయడం జరిగింది. ఇందులో మిర్యాలగూడ ఎమ్మార్వో, రూరల్ ఎస్సై, మండల గిర్ధవర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఓటరు జాబితాను అందజేసిన ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి సత్యనారాయణ గౌడ్



**తొలి అక్షరం/ పినపాక,మే16:** వరంగల్ ఖమ్మం నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల, పినపాక ఇంచార్జి సత్యనారాయణ గౌడ్ గురువారం పినపాక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు గోడిశాల రామనాథంకు గ్రాడ్యుయేట్ ఓటర్ల జాబితాను అందజేశారు. ఈ సంద్భంగా రామనాథం మాట్లాడుతూ...మే 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలో ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్నను, మండలంలోని 823 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు నూరు శాతం ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు బొడ్డు ఏసుబాబు, ఉడుముల లక్ష్మీరెడ్డి, చిటికెన దొరబాబు, బోడ లక్ష్మణ్ రావ్, పాండ్రుమీసు నాగేశ్వరావు పాల్గొన్నారు.

# ఈనెల 19న గాన మాధురి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- అధ్యక్షులు ఎస్కె అంజాద్ పాషా**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),మే16:** ఈనెల 19న ఎస్కె అంజాద్ పాషా కల్చరల్ అసోసియేషన్ (గాన మాధురి)నీ మొట్టమొదటిసారిగా తెలుగు,హిందీ సినీ మధుర గీతాలు కార్యక్రమాన్ని ఖమ్మం గాంధీచౌక్ వర్తక సంఘ భవనం లో నిర్వహించడం జరుగుతుందని అధ్యక్షులు ఎస్కె అంజాద్ పాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ కార్యక్రమాన్ని కి అందరూ ఆహ్వానితులే అని అన్నారు. సినీ మధుర గీతాలను గాయకులు ఎస్కె అంజాద్ పాషా,ఎన్వి.రమణ,కె.జనార్ధన్రావు, యం.డి.జాఫర్, ఎన్.ప్రకాష్ ,ఆకుల గణపతిరాజు,మోహన్ క్రిష్ణలు, గాయనీమణులు నాగస్వర్ణశ్రీ, క్రిష్ణశబరి, ఝాన్సీ,పావని మొదలగు వారిచే కార్యక్రమం నిర్వహించబడుచున్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా రవీందర్,మొగిలి, రాంబాబు లు కార్యక్రమానికి సౌండ్ సిస్టమ్ తిరుమల వారు అందిస్తున్నారని కావున అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# భుజబలం కాపాడుకుందాం..! నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు తప్పవు..!!

**మనకు అండగా నిలిచే వ్యక్తిని 'కుడి భుజం' అంటాం. అంగబలానికి, అర్థబలానికి భుజబలం తోడైతే తిరుగేలేదని చెబుతాం. భుజం భుజం కలిపి.. అంటూ సమైక్యతను చాటుతాం. ఈ పద ప్రయోగాలు భుజానికి ఉన్న ప్రాధాన్యాన్ని తెలియజేస్తాయి. భుజం ఆరోగ్యంగా ఉన్నప్పుడే.. శరీరంలో చురుకైన కదలికలు ఉంటాయి. చిన్నాపెద్దా పనులు స్వతంత్రంగా చేసుకోగలం. కానీ చాలామంది భుజానికి సంబంధించిన సమస్యలను నిర్లక్ష్యం చేస్తుంటారు. దీనివల్ల భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు తప్పవని హెచ్చరిస్తున్నారు నిపుణులు. మనిషి తన పనులు తాను చేసుకోవాలన్నా.. ఉపాధి మార్గాలు వెతుక్కోవాలన్నా కాళ్లూ చేతులూ పనిచేయాలి. ఆ రెండు వ్యవస్థలూ సక్రమంగా ఉంటేనే మనుగడ. మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్లు, వాతావరణ కాలుష్యం తదితర కారణాల వల్ల చిన్న వయసులోనే కీళ్లనొప్పుల బారిన పడుతున్నారు చాలామంది. ప్రత్యేకించి మోకాళ్ల నొప్పి, భుజం నొప్పితో బాధపడేవారి సంఖ్య మరింత పెరుగుతున్నది.**

మోకాళ్ల నొప్పి వయోధికులలో ఎక్కువగా కనిపిస్తుండగా, భుజానికి సంబంధించిన సమస్యలు మాత్రం అన్ని వయసుల వారినీ ఇబ్బంది పెడుతున్నాయి. అదనంగా.. పోషక విలువల లోపాలు, ప్రమాదాల్లో తీవ్ర గాయాలు కూడా భుజాలను శక్తిహీనం చేస్తున్నాయి.



**ప్రధాన సమస్యలు ఇవే..**

చాలామంది భుజాల సమస్యలను ప్రారంభ దశలో పెద్దగా పట్టించుకోరు. కానీ ఓ దశకు వచ్చేసరికి.. ఓ మోస్తరు వస్తువులను కూడా పైకి లేపలేకపోతారు. చిన్నచిన్న పనులు కూడా చేసుకోలేకపోతారు. ప్రధానంగా నాలుగు రకాల రుగ్మతలు మనల్ని ఇబ్బందిపెడతాయి. అవి..

**ఫ్రోజెన్ షోల్డర్..**

ఈ సమస్య ప్రధానంగా మధుమేహ రోగుల్లో కనిపిస్తుంది. ఇతరులకూ రావచ్చు. కారణం ఏమైతేనేం, భుజం కీలు చుట్టూ ఉండే 'క్యాప్సుల్' పొర బిగుసుకుపోవడం వల్ల ఫ్రోజెన్ షోల్డర్ సమస్య తలెత్తుతుంది. ఈ ఇబ్బంది 40-60 ఏండ్ల వారిలో అధికం. ప్రమాదకరం కాకపోయినా, దీర్ఘకాలం బాధపెడుతుంది.

**లక్షణాలు**

భుజం బిగుసుకుపోవడం.
కదలికలు తగ్గిపోవడం.
నిద్రలో తీవ్రమైన భుజం నొప్పి.
బట్టలు వేసుకుంటున్నప్పుడు ఇబ్బంది.
చేతులు కదిలించలేని పరిస్థితి.
స్నానంలో వీపు రుద్దుకోలేకపోవడం.

నిర్ధారణ పద్ధతి

ఎక్స్‌రే ద్వారా గుర్తించలేం. రోగి లక్షణాలను బట్టి ఎంఆర్ఐ ద్వారా నిర్ధారించే వీలుంది.

**చికిత్సా విధానం..**

ప్రారంభ దశలో గుర్తిస్తే చిన్నపాటి వ్యాయామాల ద్వారా నియంత్రణలోకి తీసుకురావచ్చు. ఇంటి దగ్గరే ఫిజియోథెరపీ చేసుకోవచ్చు. సమస్య తీవ్రంగా ఉన్నప్పుడు హైడ్రోడైలటేషన్ పద్ధతిలో ఇంజెక్షన్ సాయంతో ఉపశమనం కలిగించవచ్చు. ఏ పద్ధతులూ పనిచేయనప్పుడు షోల్డర్ ఆర్థోస్కోపీ విధానమే పరిష్కారం.

**షోల్డర్ డిస్‌లొకేషన్..**

షోల్డర్ డిస్‌లొకేషన్.. దీన్నే వాడుక భాషలో భుజం కీలు జారడం, భుజం జారడం అంటారు. ఈ సమస్య ఉన్న రోగులలో భుజంలోని బంతిని పోలిన ఓ భాగం.. దాని చుట్టూ ఉండే గూడులోంచి పక్కకు జరుగుతుంది. దీంతో భుజాన్ని కదిపినప్పుడు విపరీతమైన నొప్పి కలుగుతుంది. ఈ సమస్య ఎక్కువగా 15-40 ఏండ్ల వారిలో కనిపిస్తుంది. చేతిని పైకెత్తినప్పుడు, ఆటలు ఆడుతున్నప్పుడు, నిద్రలో బరువంతా ఒకేవైపు వేసినప్పుడు కీలు జారే ఆస్కారం ఉంది. దీనివల్ల అసౌకర్యంగానూ, నొప్పిగానూ ఉంటుంది. నిర్ధారణ పద్ధతి ఎంఆర్ఐ ద్వారా గుర్తించవచ్చు.

**లక్షణాలు**

భుజంలో తీవ్రమైన నొప్పి.
చెయ్యి పైకెత్తలేక పోవడం.
చేతిని కదపలేకపోవడం.
బరువులు లేపలేకపోవడం.
వ్యాయామం చేయలేకపోవడం.
ఆటలు ఆడలేకపోవడం.

**చికిత్సా విధానం..**

సాధారణంగా 'ల్యాబ్రమ్' అనే పొర దెబ్బతినడం వల్ల భుజంలోని కీలు గూడు జారిపోతుంది. ఈ సమస్యకు షోల్డర్ ఆర్థోస్కోపీ పద్ధతి ద్వారా చికిత్స చేస్తారు. ఇక్కడ, సాధారణ సర్జరీలా పొడవైన కోత పెట్టకుండా చిన్నపాటి రంధ్రం చేసి కీలును సరిచేస్తారు. ఇది డే కేర్ సర్జరీ. దవాఖానాకు ఉదయం వెళ్లి సాయంత్రానికి డిశ్చార్జ్ అయిపోవచ్చు. ఈ చికిత్సలో కోత ఉండదు కాబట్టి, నొప్పి కూడా తక్కువే. రోగి త్వరగా కోలుకుంటారు. మూడు నాలుగు రోజుల్లోనే సొంతంగా పనులు చేసుకోవచ్చు. క్రీడాకారులు నెలల వ్యవధిలోనే మైదానంలో అడుగుపెట్టవచ్చు. నిక్షేపంగా వ్యాయామాలూ చేసుకోవచ్చు.

**షోల్డర్ ఆర్థరైటిస్..**

షోల్డర్ ఆర్థరైటిస్ లేదా భుజం కీళ్ల అరుగుదల కూడా తీవ్ర సమస్యే. మోకీళ్లు అరిగినట్టే, భుజం కీళ్లు కూడా అరుగు తాయనే విషయం చాలామందికి తెలియదు. అరవై నిండినవారిలో ఈ ఇబ్బంది అధికంగా కనిపిస్తుంది. షోల్డర్ ఆర్థరైటిస్‌కు వృద్ధాప్యమే తొలి శత్రువు.

**లక్షణాలు**

క్రమంగా భుజం నొప్పి పెరగడం.
కదలికలు తగ్గిపోవడం.
భుజం కదులుతున్నప్పుడు ఒక రకమైన శబ్దం.
రోజువారీ పనులకు ఇబ్బంది.
నిద్రలో భరించలేని నొప్పి.

**నిర్ధారణ పద్ధతి..**

షోల్డర్ అర్థరైటిస్‌ను సాధారణ ఎక్స్‌రేతో నిర్ధారించవచ్చు. ఆ నివేదిక ఆధారంగా భుజంలోని కీళ్ల అరుగుదలను తెలుసుకోవచ్చు.

**చికిత్సా విధానం..**

ప్రారంభదశలో కొన్నిరకాల వ్యాయామాల (ఫిజియోథెరపీ)తో పాటు మందుల ద్వారా ఉపశమనం కలిగించవచ్చు. సమస్య తీవ్రమైపోయి.. భుజం కీళ్లు ఎక్కువ అరుగుదలకు గురైనప్పుడు షోల్డర్ రీప్లేస్‌మెంట్ సర్జరీ తప్పదు. ఆ శస్త్ర చికిత్సతో రోగి సాధారణ స్థితికి వచ్చేస్తారు.

**రొటేటర్ కఫ్ టేర్స్ (భుజం కండరాల చీలిక)..**

షోల్డర్ రొటేటర్ కఫ్ టేర్స్ లేదా భుజం కండరాల చీలికలు అనేవి ప్రమాదాల్లో దెబ్బతగిలినప్పుడు ఏర్పడతాయి. వయసురీత్యా వచ్చే కండరాల బలహీనత వల్ల కూడా ఇలా జరుగుతుంది. ఈ సమస్య ఉన్నప్పుడు చేయి పైకెత్తినప్పుడు నొప్పిగా అనిపిస్తుంది. బరువులు మోయాలంటే విల విల్లాడి పోతారు.

**నిర్ధారణ పద్ధతి...**

ఈ సమస్యను ఎక్స్‌రే ద్వారా గుర్తించలేం. ఎంఆర్ఐ స్కాన్ ద్వారానే కచ్చితంగా నిర్ధారించవచ్చు.

**చికిత్సా విధానం..**

భుజం కండరాల్లో చీలిక చిన్నగా ఉన్నప్పుడు.. కొన్ని వ్యాయామాలు, ఇంజెక్షన్ల ద్వారా నయం చేయవచ్చు. సమస్య తీవ్రత పెరిగినప్పుడు.. షోల్డర్ ఆర్థోస్కోపీ పద్ధతిలో కండరాల చీలికను కలపడానికి కుట్టు వేయవచ్చు. లోకల్ అనస్థీషియా ద్వారా లోపాన్ని సరిచేయవచ్చు. ఈ చికిత్సా పద్ధతిలో రోగిని అదే రోజు సాయంత్రానికి డిశ్చార్జ్ చేస్తారు. కాబట్టి, భుజాలకు సంబంధించి ఏ సమస్య ఉన్నా.. ధైర్యంగా చికిత్స చేయించుకోవచ్చు. ఎంత త్వరగా వైద్యులను సంప్రదిస్తే అంత మంచిది. సరైన పోషకాహారం, రోగ్యకరమైన జీవనశైలి ద్వారా ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. అన్నన్ని బరువులు మోసే భుజాన్ని రక్షించుకోవడం మన బాధ్యత.

**ఇవీ జాగ్రత్తలు..**

రోజువారీ వ్యాయామాల్లో భుజాల కదలికలకు సంబంధించిన కసరత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలి. మరీ ముఖ్యంగా మధుమేహ రోగులు గుర్తుంచుకోవాల్సిన విషయం ఇది.


క్రీడాకారులు, వ్యాయామం చేసేవారు ప్రారంభంలో భుజాలకు సంబంధించిన వామప్ ఎక్సర్‌సైజులు చేయాలి.

వారాలతరబడి భుజం నొప్పి వెంటాడు తున్నప్పుడు నిర్లక్ష్యం చేయకుండా ఆర్థోపెడిక్ సర్జన్‌ను సంప్రదించడం ఉత్తమం.

ప్రత్యేకించి క్రీడాకారులు.. మైదానంలో ఏవైనా ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించాలి.

ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక చికిత్సా పద్ధతుల్లో భుజం నొప్పులకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. చికిత్స కారణంగా భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురవుతాయనే భయం వద్దు.

శస్త్ర చికిత్స భయంతో నాటు మందులు, అశాస్త్రీయ విధానాలు అనుసరిస్తే.. మొదటికే మోసం వస్తుంది.



## మండల కేంద్రానికి గ్రంథాలయం, ప్రభుత్వ కళాశాల లేక నిరుద్యోగ యువత విలవిల




**తొలి అక్షరం/నర్సింహులపేట,మే16:** తెలంగాణలోనే అతి పెద్ద గ్రామమైన మహబూబాబాద్ జిల్లా లోని మండలం కేంద్రమైన నరసింహులపేట శ్రీ వెంకటేశ్వర స్వామి,లక్ష్మీ నరసింహ స్వామి, శివాలయం,తిరుపతమ్మ గుడి సన్నిధిలో కనీసం గ్రంథాలయం లేక ప్రభుత్వ కళాశాల లేక నిరుద్యోగ యువత విలవిల లాడుతున్నారు.నర్సింహులపేట మండల పరిధిలోని యువత చదువుకోవడానికి ఉన్న కనీసం గ్రంథాలయం లేక నిరుద్యోగ యువత ఎక్కడికెక్కడికో వెళ్లి చదువుకోలేక మళ్ళీ తిరిగి వచ్చి, కొంతమంది చదువుకోడానికి డబ్బులు లేక విలవిల్లాడుతూ కూలి పనికి సైతం వెళ్ళవలసి వస్తుంది.ఇప్పటికైనా తమరి విధేయతతో మండల కేంద్రానికి ఒక గ్రంథాలయాన్ని మరియు ప్రభుత్వ కళాశాలను మంజూరు చేయించవలసిందిగా మండల నిరుద్యోగ యువత తరఫున డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ నర్సింహులపేట మండల ప్రజలు కోరారు.ఇప్పటికైనా మీరు మండలం ప్రజల మీద అభిమానాన్ని చాటుకోవాలని కోరుతూ మీ యువత ఎల్లవేళలా ఎదురుచూస్తూనే ఉంటుంది. మీరు ఇంత బృహత్కరమైన కార్యక్రమాన్ని చేపడతారని మేము వేయి కళ్ళతో ఎదురు చూస్తూ, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తారు.

## రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన దర్శనం యాకంభ్రం



**తొలి అక్షరం/ఇనుగుర్తి,మే16:** ఇనుగుర్తి మండలంలోని చిన్న ముప్పారం గ్రామానికి చెందిన ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ దర్శనంయాకంభ్రం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని సోషల్ మీడియా ఇంచార్జ్ తో ముఖ్యమంత్రి ప్రత్యేక సమావేశం నిర్వహించగా దర్శనం యాకంభ్రం హాజరై రేవంత్ రెడ్డి తో కలిసి ఫొటో దిగి సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు పలువురు దర్శనం యాకంభ్రంకి ప్రశంసల వర్షం కురిపించారు.

## నిల్వచేసిన మూడున్నర క్వింటాల రేషన్ బియ్యాన్ని పట్టుకున్న రెవెన్యూ అధికారులు





**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే16:** ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న రేషన్ బియ్యాన్ని కొంతమంది వ్యాపారులు పక్కదారి పట్టిస్తున్నారు. దాంతో ప్రభుత్వ ఆశయానికి గండిపడడంతో పాటు నిరుపేదల కడుపు మాడుస్తున్నారు.నూతన పద్ధతుల ద్వారా రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించడానికి సిద్ధంగా ఉంచిన 3.5 క్వింటాల బియ్యాన్ని బ్యాగులలో నింపి ఎవరికీ అనుమానం రాకుండా కాలి స్థలంలో నిల్వ చేయగ స్థానికులు అందించిన సమాచారం ప్రకారం మండల రెవెన్యూ శాఖ అధికారులు రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు.రేషన్ డీలర్ బంధువుల ఇంటి ముందు నిల్వచేసిన బియ్యం ఉండటంతో పలు అనుమానాలకు తావు ఇస్తున్నాయి.దీనిపై సివిల్ సప్లై అధికారులు సమగ్ర విచారణ జరిపించి ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.గ్రామస్తులు చెప్పిన సమాచారం ప్రకారం ఎర్రగడ్డ గ్రామంలో ప్రతినెల ఇలాగే రేషన్ బియ్యం అక్రమ దందా పెద్ద ఎత్తున జరుగుతున్నది గ్రామస్థులు తెలిపారు.ఈ వ్యవహారంలో మధ్య దళారులు, రైస్‌మిల్లర్ల కు చేతులు మారుతుండడంతో ఈ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నది. ప్రతి నెలా 5 నుంచి 20వ తేదీ వరకు రేషన్ బియ్యం అక్రమంగా రవాణా అవుతున్నా కూడా ఎవరూ కూడా పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి.

## రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన బత్తిని రోహిన్ కుమార్

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ), మే16:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని గురువారం టీపీసీసీ పాలకుర్తి నియోజకవర్గ సోషల్ మీడియా తొర్రూర్ టౌన్ కోఆర్డినేటర్, బత్తిని రోహిన్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు.



# పుష్ప-2.. ఇక ప్రతి నిమిషం ముఖ్యమే!



ప్రపంచవ్యాప్తంగా ఉన్న మూవీ లవర్స్ అంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా 'పుష్ప: ది రూల్'. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబోలో రానున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. రెండేళ్ల కిందట వచ్చిన 'పుష్ప పార్ట్- 1' ఎంతటి విజయం సాధించిందో అందరికీ తెలిసిందే. ఎర్ర చందనం స్మగ్లింగ్ నేపథ్యంలో వచ్చిన ఈ సినిమా వరల్డ్ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టించింది. అయితే అప్పటి నుంచే ఈ మూవీ సీక్వెల్ పై చాలా ఆసక్తి నెలకొంది. పుష్ప సీక్వెల్ విషయంలో దర్శకుడు సుకుమార్ మరింత జాగ్రత్త పడుతున్నారు. ఏ విషయంలో కూడా రాజీ పడకుండా తెరకెక్కిస్తుండడం వల్ల విడుదల కాస్త ఆలస్యమైంది. మొత్తానికి ఈ ఏడాది ఆగస్టు 15వ తేదీన ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇప్పటికే ప్రమోషన్స్ స్టార్ట్ చేసిన మేకర్స్.. క్రేజీ అప్డేట్స్ ఇస్తున్నారు. ఇటీవల రిలీజ్ చేసిన టీజర్ లో బన్నీ లుక్ అదిరిపోయింది. చీర కట్టుకొని అల్లు అర్జున్ చూపించిన విశ్వరూపం అభిమానులను తెగ ఆకట్టుకుంది. ఇదొక్క సీన్తో మూవీపై అంచనాలు మరింత పెరిగాయి. రీసెంట్ గా రిలీజ్ చేసిన ఫస్ట్ సింగిల్ సాంగ్ అనేక రికార్డులు సృష్టిస్తోంది. త్వరలోనే సెకండ్ సాంగ్ కూడా విడుదల అవ్వనుంది. అయితే ఈ సినిమా రిలీజ్ కు మరో మూడు నెలల సమయం మాత్రమే ఉంది. ఇప్పటికే రిలీజ్ డేట్ పై అనేక సార్లు క్లారిటీ ఇచ్చారు మేకర్స్. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ చివరి దశలో ఉన్నట్లు తెలుస్తోంది. ఓవైపు షూటింగ్, మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఐటెం సాంగ్ తో పాటు ఫహాద్ ఫాజిల్ షూటింగ్ పార్ట్ పెండింగ్ ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఫహాద్ ఫాజిల్ చిత్రీకరణతో షూటింగ్ పూర్తి కానుందని టాక్. ఇందుకు ఆయన రెండు వారాల షెడ్యూల్ కేటాయించినట్టు సమాచారం. దీంతో సుకుమార్ యమా స్పీడ్ లో షూటింగ్ కంప్లీట్ చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. 90 రోజుల్లో ప్రతి నిమిషం కూడా ముఖ్యమే అన్నట్లు పరిగెడుతున్నారట. అయితే పుష్ప-1 సమయంలో చాలా ఒత్తిడి ఎదుర్కొన్నారు సుక్కు మాస్టర్. విడుదల ముందు వరకు ఏదో పని పూర్తి చేస్తూనే ఉన్నారు. అందుకే దేవీ శ్రీ ప్రసాద్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ లో ఆయన మార్క్ కాస్త మిస్ అయిందని అప్పట్లో వార్తలు వచ్చాయి. కానీ ఈ సారి మాత్రం జులై కల్లా ఫస్ట్ కాపీ రెడీ చేయాలని ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. అందుకు బన్నీ కూడా పూర్తిగా సహకరిస్తున్నారు. కచ్చితంగా అనుకున్న తేదీకి రిలీజ్ చేయాలనే టార్గెట్ తో అంతా వర్క్ చేస్తున్నారట. ఇక పుష్ప-2 సినిమా ట్రైలర్ ను జూన్ లాస్ట్ లో విడుదల చేయాలని సుకుమార్ అనుకుంటున్నట్లు తెలుస్తోంది. కొద్ది రోజుల్లో ఈ మూవీ డిజిటల్, థియేట్రికల్, శాటిలైట్ రైట్స్ సహా అన్ని అగ్రిమెంట్లను కంప్లీట్ చేయనున్నారట మైత్రీ అధినేతలు. అయితే ఏ సినిమాకు కూడా సాధ్యం కాని రీతిలో పుష్ప-2 రూ.1000 కోట్ల బిజినెస్ చేస్తుందని అంతా అంటున్నారు. మరి చూడాలి ఏం జరుగుతుందో.

## సూపర్ స్టార్ సరసన
# దీపికపదుకొణే!



సూపర్ స్టార్ రజనీకాంత్ 170వ సినిమా లాక్ అయిన సంగతి తెలిసిందే. 'జైభీమ్' దర్శకుడు టి.జె.జ్ఞాన్ వేల్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇటీవలే 'జైలర్' షూటింగ్ పూర్తిచేసిన రజనీ త్వరలోనే ఈ సినిమా షూట్ లో పాల్గొంటారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ కి సంబంధించి తుది దశ పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ పనులు ఓ కొలిక్కి రావడంతో హీరోయిన్ ఎంపికపై కొన్ని రోజులుగా తర్జన భర్జన నడుస్తోంది. హీరోయిన్ గా ఎవర్ని ఎంపిక చేయాలి? అన్న అంశంపై రకరకాల డిబేట్లు నడుస్తున్నాయి. 'బ్రో'... ఆ అరగంట పిండేస్తారట కోలీవుడ్ నటిని తీసుకోవాలా? పాన్ ఇండియా అప్పీల్ ఉన్న హీరోయిన్ తీసుకోవాలా? అన్న దానిపై చిత్ర యూనిట్ ఆలోచన చేస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా ఓ ఇంట్రెస్టింగ్ అప్ డేట్ అందింది. రజనీకి జోడీగా దీపికా పదుకొణే అయితే బాగుంటుందని భావిస్తున్నట్లు లీకులందాయి. హీరోయిన్ పాత్ర కూడా సందేశాత్మకం గా ఉంటుందిట. ఆ పాత్రకు బాగా పాపులర్ అయిన నటి అయితే ఆ రోల్ జనాల్లోకి బలంగా వెళ్తుందని భావించి దీపికని లైన్ లోకి తెస్తున్నట్లు ప్రచారం తెరపైకి వచ్చింది. మహేష్ లేకున్నా.. అలా కానిచ్చేస్తున్న త్రివిక్రమ్ ఇది నిజమతే! సినిమా కి దీపిక పెద్ద అస్సెట్ అవుతుంది. ఇప్పటికే రజనీకాంత్ సరసన ఐశ్వర్యారాయ్ నటించింది. ఆ తర్వాత ఆమె రేంజ్ ఉన్న హీరోయిన్ ఎవరూ రజనీతో పనిచేయలేదు. ఇప్పుడు దీపికా పదుకొణే ఎంట్రీ షురూ అయితే ఆ కోవలోకి దీపిక వచ్చేస్తుంది. ప్రస్తుతం దీపికా పదుకొణే సౌత్ సినిమాలపై కూడా సీరియస్ గా దృష్టి పెట్టిన సంగతి తెలిసిందే. తెలుగులో ప్రభాస్ సరసన పాన్ ఇండియా చిత్రం 'ప్రాజెక్ట్ -కె'లో నటిస్తోంది. 'కల్కి'లో కమల్ రాక అప్పుడే ఎంతో ప్రతిష్టాత్మకమైన సినిమా కావడంతో ఈ సినిమా కోసం దీపిక చాలా రోజులు కాల్షీట్లు కేటాయించింది. అలాగే అట్లీ దర్శకత్వం వహిస్తోన్న బాలీవుడ్ సినిమా 'జవాన్' లోనూ అతిథి పాత్ర పోషిస్తుంది. ఇందులో హీరోయిన్ గా నయనతార నటిస్తున్న షారుక్ తో ఉన్న బాండింగ్ కారణంగా దీపిక చిన్న రోల్ చేయడానికి అంగీకరించింది. ఇలా దీపిక కొన్ని నెలలుగా సౌత్ సినిమాల్లో హాట్ టాపిక్ గా మారింది. తాజాగా తలైవార్ 170 లోనూ లాక్ అయితే పదుకొణే పేరు మరింత మారుమ్రోగిపోతుంది.



# సూర్య 'కర్ణ '.. ఎంతవరకు వచ్చినట్లు..?






మహాభారతంలోని కర్ణుడి పాత్రను బేసుకుని బీ టౌన్ స్టార్ డైరెక్టర్ రాకేష్ ఓం ప్రకాష్ మిశ్రా ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న సినిమా 'కర్ణ '. కోలీవుడ్ స్టార్ హీరో సూర్య లీడ్ రోల్ లో నటిస్తున్న ఈ సినిమాను ఆయన పాన్ ఇండియా రేంజ్ లో ప్లాన్ చేస్తున్నారు. భారీ బడ్జెట్ తో రూపొందనున్న ఈ సినిమా కు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నట్లు తెలుస్తోంది.అయితే కర్ణ సినిమాను చాలా నెలల క్రితమే మేకర్స్ అనౌన్స్ చేశారు. కానీ ఇప్పటి వరకు షూటింగ్ మొదలు కాలేదు. బడ్జెట్ సమస్యతో పాటు సూర్య డేట్స్ ఖాళీ లేకపోవడం ఈ మూవీ షూటింగ్ ఇంకా స్టార్ట్ కాలేదని తెలుస్తోంది. ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ త్వరలోనే సెట్స్ పైకి వెళ్లనున్నట్లు సమాచారం. షూటింగ్ మొదలు పెట్టేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారట. బడ్జెట్ ను కూడా కాస్త తగ్గించినట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. దీంతో సూర్య ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అయిపోతున్నారు. సూర్య తన యాక్టింగ్ తో ఈ సినిమాలో అదరగొట్టనున్నారని అంటున్నారు. పాన్ ఇండియా లెవెల్ లో బ్లాక్ బస్టర్ హిట్ పక్కా అని చెబుతున్నారు. అయితే సీనియర్ ఎన్టీఆర్, శివాజీ గణేశన్ లు.. ఇప్పటికే కర్ణుడి పాత్రలో పలు సినిమాల్లో కనిపించి అలరించారు. ఇప్పుడు అదే పాత్రను సూర్య చేస్తుండడంతో.. తన టాలెంట్ అంతా బయటపెట్టాలని చెబుతున్నారు సినీ పండితులు. అయితే ఈ సినిమాను బాలీవుడ్ స్టార్ హీరో షాహిద్ కపూర్ తో చేయాలని దర్శకుడు రాకేష్ తొలుత భావించారు. కానీ ఆ తర్వాత సూర్యను ఫిక్స్ చేశారు. ఇక ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ ఫిమేల్ లీడ్ రోల్ పోషించనుందని ఇటీవల వార్తలు వచ్చాయి. ఇప్పటికే మేకర్స్ ఆమెను కాంటాక్ట్ చేసినట్లు తెలుస్తోంది. పాన్ ఇండియా చిత్రంలో ఛాన్స్ రావడంతో జాన్వీ కూడా సరే అన్నట్లు ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది.

మరోవైపు, ప్రస్తుతం కంగువ మూవీతో బిజీగా ఉన్నారు సూర్య. 2024లోనే ఈ సినిమా రిలీజ్ కానుండడంతో స్పీడ్ గా షూటింగ్ పూర్తి చేస్తున్నారు. ఆ తర్వాత వెట్రిమారన్ వడివాసల్ చిత్రం చేయనున్నారు. ఈ మూవీ కాకుండా లోకేష్ కనగరాజ్ యూనివర్స్ లో భాగంగా రోలెక్స్ చేయనున్నారని కూడా గుసగుసలు వినిపించాయి. కానీ కర్ణ ప్రీప్రొడక్షన్ పనులు మరికొద్ది రోజుల్లో కంప్లీట్ అవ్వనున్నాయని, అంతలో కంగువను కూడా సూర్య పూర్తి చేయనున్నారని చెబుతున్నారు. ఆ తర్వాత 'కర్ణ ' ప్రాజెక్ట్ స్టార్ చేయనున్నారని అంటున్నారు. మరేం జరుగుతుందో వేచి చూడాలి.

# అల్లు శిరీష్ 'బడ్డీ'.. ఆ పిల్ల కనులే!



మెగా కాంపౌండ్ నుంచి వచ్చిన టాలీవుడ్ యంగ్ హీరో అల్లు శిరీష్.. ఆచితూచి సినిమాలు చేస్తున్న విషయం తెలిసిందే. రెండేళ్ల క్రితం 'ఊర్వశివో రాక్షసివో' మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. రొమాంటిక్ ఎంటర్టైనర్ గా వచ్చిన ఈ సినిమా.. ఆడియన్స్ కు ఆకట్టుకోవడంలో సక్సెస్ కాలేకపోయింది. కమర్షియల్ గా కూడా పెద్దగా ఆడలేదు. ఆ మూవీ తర్వాత అల్లు శిరీష్ హీరోగా 'బడ్డీ' చిత్రాన్ని అనౌన్స్ చేసి గ్లింప్స్ రిలీజ్ చేశారు మేకర్స్. కానీ ఆ సినిమా నుంచి మళ్లీ ఇప్పటి వరకు ఎలాంటి అప్డేట్ రాలేదు. దీంతో ఆ మూవీ అసలు ఉందా లేదా అని అనుమానం వ్యక్తం చేశారు ఆడియన్స్. అయితే ఎప్పుడో రిలీజ్ కావాల్సిన 'బడ్డీ' మూవీ.. అనేక కారణాల వల్ల వాయిదా పడింది. ఇప్పుడు ఈ సినిమా రిలీజ్ కు రెడీ అవుతుంది. దీంతో ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు. రీసెంట్ గా ఈ సినిమాలోని ఫస్ట్ సాంగ్ అప్డేట్ ఇచ్చి.. మూవీ ఉందని సినీ ప్రియులు అందరికీ మేకర్స్ గుర్తుచేశారు. తాజాగా 'బడ్డీ' మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ 'ఆ పిల్ల కనులే..' ను బుధవారం ఉదయం రిలీజ్ చేశారు మేకర్స్. పెప్పీ మ్యూజిక్ తో ట్రెండీ స్టార్ మ్యాజిక్ క్రియేట్ చేస్తున్నారని ట్వీట్ చేశారు. 'ఆ పిల్ల కనులే, చూశాక తననే ఊహల్లో ఎగిరే మైకంలో మునిగే, మైకంలో తేలే మబ్బులు తాకే, ఇద్దరి కథ ఇక మొదలాయే, నింగి నేల కలిశాయో, ఊసులేవో పలికాయో' అంటూ సాగుతున్న ఈ మెలోడీ లవ్ సాంగ్.. మ్యూజిక్ లవర్స్ ను ఆకట్టుకుంటోంది. లిరికల్ సాంగ్ లోని విజువల్స్ బాగున్నాయని నెటిజన్లు చెబుతున్నారు. మ్యూజిక్ ఫ్రెష్ గా ఉందని నెట్టింట కామెంట్లు పెడుతున్నారు. ఈ సాంగ్ ను హిప్ హాప్ తమిజా బ్యూటిఫుల్ గా కంపోజ్ చేశారు. సాయి హేమంత్ లిరిక్స్ అందించారు. హిప్ హాప్ తమిజాతో కలిసి సంజిత్ హెగ్డే, ఐరా, విష్ణు ప్రియ రవి ఆలపించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా.. ప్రస్తుతం గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు సిద్ధమవుతోంది. రిలీజ్ డేట్ ను త్వరలో అనౌన్స్ చేయబోతున్నారు.ఇక ఈ సినిమా విషయానికొస్తే.. 'బడ్డీ'లో అల్లు శిరీష్ సరసన గాయత్రి భరద్వాజ్ హీరోయిన్ గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్ ఫిల్మ్స్ బ్యానర్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, అధన జ్ఞానవేల్ రాజా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. శామ్ ఆంటోనీ దర్శకత్వం వహిస్తున్నారు. నేహ జ్ఞానవేల్ రాజా కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. యూత్ ఫుల్ లవ్ ఎంటర్టైనర్ గా రూపొందుతున్న ఈ సినిమా ఎలాంటి హిట్ అవుతుందో చూడాలి.